అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శం

షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అంజయ్యయాదవ్

నందిగామలో ముమ్మర ప్రచారం

బోనాలతో మహిళల ఘన స్వాగతం

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్

నందిగామ నవంబర్ 19: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని షాద్‌నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. నందిగామ మండల కేంద్రంతో పాటు పిట్టలగూడ, చాకలిదానిగుట్టతండా, రంగాపూర్, సలివేంద్రిగూడ, మేకగూడ, సంఘిగూడ గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి అంజయ్యయాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో అంజయ్యయాదవ్‌కు మద్దతుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు. అంజయ్యయాదవ్, సుభాష్‌రెడ్డిలకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంజయ్యయాదవ్ మాట్లాడుతూ కష్టపడి సాధించుకున్న రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్ ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ ఈట గణేశ్, మాజీ వైస్‌చైర్మన్ నవీన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకురాలు పద్మారెడ్డి, సర్పంచ్‌లు రాజునాయక్, రమేశ్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు మంజులారెడ్డి, రాజ్‌గోపాల్, అశోక్, మాజీ వైర్మెన్ విఠల్, మాజీ ఏఎంసీ చైర్మన్ నారాయణరెడ్డి, నాయకులు రాంరెడ్డి, నీలమ్మ, రవి, చంద్రయ్య, కుమార్‌గౌడ్, గోపాల్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, గబ్బచౌహాన్, కిషన్, కృష్ణయ్య, సురేశ్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, గోవు రవి, ఆంజనేయులు, భాస్కర్, హనుమంత్ రావు, గణేశ్, చంద్రశేఖర్, నర్సింహ, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌కు బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

ఎల్వర్తి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య

మరోసారి ఆశీర్వదించండి

ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య

శంకర్‌పల్లి, నవంబర్ 19 : ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలిపాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య అన్నారు. ఆదివారం శంకర్‌పల్లి మండల పరిధిలోని ప్రొద్దటూర్, టంగటూర్, ఎల్వర్తి, చందిప్ప, ఏర్వగూడ, జనవాడ గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద సభలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పూర్తి చేశామన్నారు. పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా గ్రామాలు, పట్టణాల రూపురేఖలు పూర్తిగా మారాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం ఇస్తే చేవెళ్ల నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ గోవిందమ్మ, ఏఎంసీ చైర్మన్ పాపారావు, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, సర్పంచులు నర్సింహారెడ్డి, గోపాల్, సత్యనారాయణ, ఎంపీటీసీ ప్రవళిక, నాయకులు గోపాల్, వాసుదేవ్‌కన్నా, వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ ప్రాధాన కార్యదర్శి గౌడిచర్ల వెంకటేశ్, ఇంద్రసేనారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చేవెళ్ల మండలంలో ప్రచారం

చేవెళ్లరూరల్ : నియోజకవర్గ పరిధి చేవెళ్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కాలె యాదయ్య తరపున ఆదివారం చేవెళ్ల మండలం ఊరెళ్ల, మొండివాగు, దేవునిఎర్రవల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను వివరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్, ఎంపీపీ విజయలక్ష్మి, జడ్పీటీసీ మాలతి, వైస్ ఎంపీపీ ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీసీసెల్ మండల అధ్యక్షుడు ఎదిరె రాములు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేందర్‌గౌడ్, రైతు బంధు సమితి కౌకుంట్ల అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫయాస్, నరేందర్, నాయకులు జంగయ్య, విఠల్ రెడ్డి, సాయినాథ్ పాల్గొన్నారు.

గులాబీమయంగా మారిన హాజిపల్లి

బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

పార్టీలో చేరిన హాజిపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు

షాద్‌నగర్‌రూరల్, నవంబర్ 19 : ఫరూఖ్‌నగర్ మండలంలోని హాజిపల్లి గ్రామం గులాబీమయంగా మారింది. గ్రామంలోని సుమారు 100 మంది వివిధ పార్టీల నాయకులు ఆదివారం కేశంపేట ఎంపీపీ రవియాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్షగా నిలుస్తున్నాయన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగాలంటే కారు గుర్తుకే ఓటు వేసి అంజయ్యయాదవ్‌ను భారీమెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మచ్చేందర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయం ఖాయం

కొత్తూరు : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. జడ్పీటీసీ శ్రీలత ఆధ్వర్యంలో కొత్తూరు మండలంలోని పెంజర్లలో వివిధ పార్టీల నుంచి పలువురు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హ్యాట్రిక్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందుకే వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని చెప్పారు. కారుగుర్తుకు ఓటు వేసి అంజయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, మాజీ సర్పంచ్ బాల్‌రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్తయ్య, దేశాల జైపాల్, దామోదర్‌రెడ్డి, భీమయ్య, రాజు, పెద్ద మల్లయ్య, సహదేవ్, రాములు, షేక్ నూరుద్దీన్ పాల్గొన్నారు.

ఎంపీపీ రవీందర్‌యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న పెంజర్ల గ్రామస్తులు

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

మొయినాబాద్, నవంబర్19 : రాష్ట్ర అభివృద్ధి జరుగాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, జడ్పీటీసీ కాలె శ్రీకాంత్ అన్నారు. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా ఆదివారం మండల పరిధిలోని చిలుకూరు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జయవంత్, సుధాకర్‌యాదవ్, బాల్‌రాజ్, ప్రధానకార్యదర్శి నర్సింహాగౌడ్, నాయకులు వెంకట్‌రెడ్డి, గునుగుర్తి ఆంజ్రూ, ఏఎంసీ వైస్ చైర్మన్ ఎంఏ రవూప్, డైరెక్టర్లు భిక్షపతిగౌడ్, కుమ్మరి రాము, రాజుగౌడ్, మాజీ వైస్ చైర్మన్ దారెడ్డి వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామచందర్, ఎంపీటీసీ బట్టు మల్లేశ్, మాజజీ వైస్ ఎంపీపీ జీఎన్ రాజు, యువజన విభాగం మండల అధ్యక్షుడు పరమేశ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ముజ్జు, వార్డు సభ్యుడు వెంకటేశ్, నవీన్, కిరణ్ పాల్గొన్నారు.

కొత్తూరులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అభివృద్ధికి కేరాఫ్ అంజయ్యయాదవ్

ముచ్చటగా మూడోసారి గెలిపించండి

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్

కొత్తూరు, నవంబర్ 19 : బీఆర్ఎస్ షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్ అంటేనే అభివృద్ధికి మారుపేరని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్‌యాదవ్ మాట్లాడుతూ.. అంజయ్యయాదవ్ గెలిస్తేనే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. మున్సిపాలిటీ ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఓటు వేయాలన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనులు పూర్తి కావాంటే మరోసారి అంజయ్యయాదవ్ గెలువాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఇటు అంజయ్యయాదవ్ ఎమ్మెల్యేగా, కేసీఆర్ సీఎంగా అయితే కొత్తూరు మున్సిపాలిటీ రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా మారడం ఖాయమన్నారు. ప్రచారంలో నాయకులు ఆంజనేయులు యాదవ్, రవినాయక్, వెంకటేశ్ పాల్గొన్నారు. కొత్తూరు మండలంలోని ఇన్ముల్‌నర్వలో బీఆర్ఎస్ నాయకులు లింగం నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఉప సర్పంచ్ శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు.

ఆరుట్లలో ముమ్మర ప్రచారం

ఎన్నికల బహిరంగ సభకు హాజరైన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

మంచాల : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం ముమ్మరంగా సాగుతున్నది. కిషన్‌రెడ్డికి గ్రామాగ్రామాన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..ఆరుట్ల గ్రామ అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.20కోట్లతో అభివృద్ధి చేశానన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ నల్లాల ద్వారా తాగునీటిని అందించిన నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే మరోసారి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేశ్, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, దండెం రాంరెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, ఎంపీపీ నర్మద, సికిందర్‌రెడ్డి, రమేశ్, రాము, నూతనగంటి శేఖర్, ఎండీ జానీపాషా, కందాల శ్రీశైలం పాల్గొన్నారు.